క్లుప్తంగా

బేబీ కిట్ల పంపిణీ



బేబీకిట్లను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వి.కోట: వి.కోట గ్రేటర్ లయన్స్‌క్లబ్ శుక్రవారం స్థానిక సీహెచ్‌సీలో బాలింతలకు బేబీ కిట్లు, అల్పాహారాన్ని పంపిణీ చేసినట్లు ఆ సంస్థ మండలాధ్యక్షుడు డాక్టర్ తమీమ్ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సాదత్, లాబురామ్, కణ్ణన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట



కంగుందిలో ప్రతిష్ఠించిన వాల్మీకి విగ్రహం

కుప్పం రూరల్: కుప్పం మండలం, కంగుందిలో శుక్రవారం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన భక్తిప్రపత్తులతో నిర్వహించారు. వాల్మీకి కులస్తులు, గ్రామస్తులు, వేదపండితులతో కలిసి ఉదయం 4 గంటల నుంచి ప్రత్యేక పూజలు చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

పుంగనూరు: పట్టణంలో మినీ బైపాస్ రోడ్డులోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈఓ కమలాకర్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

కంటి ఆపరేషన్లకు 20మంది ఎంపిక

యాదమరి: మండలంలోని జోడిచింతలలో శుచి స్వచ్ఛంద సంస్థ శుక్రవారం చెన్నైకు చెందిన శంకర్ నేత్రాలయ ఆసుపత్రి సిబ్బందితో ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. దాదాపు 40మందికి వైద్య పరీక్షలు చేసి 20 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరికి చెన్నైలో ఆపరేషన్లు చేయించి తిరిగి స్వస్థలాలకు చేరుస్తామని సంస్థ అధినేతలు పాల్ విజయ్‌కుమార్, గ్లోరీ తెలిపారు. కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్య బృందం, సంస్థ సిబ్బంది వరదరాజ్, చిన్నయ్య, జాన్సన్, జాకబ్, యోవాన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల అన్నదానం



అన్నదానం చేస్తున్న ముస్లింలు

ఐరాల: మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం ఐరాలలో ముస్లింలు మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జామియా మసీదులో మూడు రోజులుగా ముస్లింలు బయన్ కార్యక్రమం నిర్వహించారు. ముతవల్లి హైదర్‌బాషా, మత గురువు జబ్బార్ ధార్మికోపన్యాసం ఇచ్చారు. ప్రతి ఒక్కరూ అల్లా ప్రబోధించిన విషయాలను, సందేశాలను ఆచరణలో పాటించాలన్నారు. అనంతరం సామూహిక ప్రార్థనలు చేసి, నూరనీ షాదీ మహల్‌లో అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ముస్లిం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ గురువులకు సన్మానం

సదుం: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గురుపూజోత్సవం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కుమారస్వామి రాజు (బూరగమంద), హేమలత(పొట్టింవారిపల్లె), తిలోత్తమ (చింతపర్తివారిపల్లె), చంద్రబాబు (పాలమంద)ను ఎంఈఓలు నటరాజ్, దామోదర సన్మానించి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే రిటైర్డ్ ఎంఈఓ శ్రీరాములు, టీచర్లు చాముండేశ్వరి, రామకృష్ణారెడ్డిని సన్మానించారు. ఎస్టీయూ నాయకుడు మోహన్‌రెడ్డి, హెచ్‌ఎం శ్రీరాముల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండల కేంద్రంలోని హైస్కూల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఎంఈఓ సిద్ధరామయ్య మాట్లాడారు. అనంతరం విశ్రాంత హెచ్‌ఎం జయకుమార్‌రెడ్డిని సన్మానించారు. ఎంఈఓ–2 పి.తాతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

రొంపిచెర్ల: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని డీవైఈఓ ఇందిర అన్నారు. స్థానిక తెలుగు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గురుపూజోత్సవంలో ఆమె మాట్లాడారు. టీచర్లను సన్మానించారు. అనంతరం టీచర్లకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఎంఈఓ శ్రీనివాసులు, టీచర్లు రమణారెడ్డి, చెంగారెడ్డి, వాణి, రవిశేఖర్ రెడ్డి, జయప్రకాష్, రమణయ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రొంపిచెర్ల: ఇన్‌చార్జి డీవైఈఓ ఇందిరను సన్మానిస్తున్న టీచర్లు



సదుంలో టీచర్లకు సన్మానం



పులిచెర్ల(కల్లూరు): మాట్లాడుతున్న ఎంఈఓ సిద్ధరామయ్య.



కుప్పం: సన్మానం అందుకున్న టీచర్లు

పుంగనూరులో..

పుంగనూరు: పట్టణంలో తాటిమాకులపాళెంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటపతి మాట్లాడారు.

కుప్పంలో..

కుప్పం: స్థానిక పీఈఎస్ కళాశాల ఆడిటోరియంలో కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించింది. సమాజంలో తల్లి, తండ్రి తరువాత అత్యున్నత స్థానం గురువుకే దక్కుతుందని కడా పీడీ వికాస్ మర్మత్ అన్నారు. ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడారు. పీఎంకే ఊడా చైర్మన్ డాక్టర్ సురేష్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, రెస్కో చైర్మన్ ప్రతాప్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

22నుంచి దసరా ఉత్సవాలు



ఉత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

పలమనేరు: స్థానిక పాతపేటలోని కనకదుర్గ ఆలయంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దసరా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. దీనికి సంబంధించి శుక్రవారం ఆహ్వాన పత్రికలను ఆలయం వద్ద ఆవిష్కరించారు. కేవీ రమణ, ప్రకాష్, రత్నమ్మ, నేతాజి, నాగరాజు, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

గురువులతోనే సమాజంలో మార్పు



గురువులను సన్మానిస్తున్న విద్యార్థులు

పలమనేరు: సమాజంలో మార్పు గురువులతోనే సాధ్యమని పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గురుపూజోత్సవం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో కొంతైనా నిజాయితీ ఉందంటే దానికి కారణం గురువులేనన్నారు. అనంతరం విద్యార్థులు కేక్‌కట్ చేసి, గురువులను సన్మానించి, వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం, ఐక్యూ కో–ఆర్డినేటర్ బేనేజిర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, పట్టణానికి చెందిన రిటైర్డ్ గణిత అధ్యాపకులు సుబ్రమణ్యంరెడ్డి, సుగుణ దంపతులను పూర్వ విద్యార్థులు మోహన్ సన్మానించారు.

నోటీస్ బోర్డు

అభివృద్ధి ప్రణాళికలపై నేడు శిక్షణ

గంగవరం: పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు శుక్రవారం తెలిపారు. గతంలో పంచాయతీల అభివృద్ధి ఎలా ఉండేది? మరింత అభివృద్ధితో ఎలా మారుతుంది? అనే దానిపై చర్చిస్తామన్నారు. మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరు కావాలన్నారు.

7న ఉచిత కంటి వైద్య శిబిరం

వి.కోట: పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, హైదరాబాద్ శ్యామ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు వైద్య పరీక్షలు చేస్తారని, శిబిరానికి హాజరయ్యే నేత్ర సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఆధార్ కార్డుతో రావాలని పూర్తి వివరాలకు 9959013563ను సంప్రదించాలన్నారు.

7న శ్రీవారి ఆలయం మూసివేత

పుంగనూరు: ఈనెల 7న చంద్రగ్రహణం కారణంగా స్థానిక కోనేటి వద్ద గల శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ అధికారి కృష్ణమూర్తి తెలిపారు. గ్రహణం వీడిన అనంతరం సోమవారం వేకువజామున 3 గంటలకు ఆలయం తెరచి శుద్ధి, సంప్రోక్షణ, శ్రీవారి కైంకర్యాలు నిర్వహించిన తరువాత భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నారు. దర్శనార్థం అనుమతించనున్నట్లు ఆయన చెప్పారు.

రోడ్డుప్రమాదంలో మోటార్ సైక్లిస్టుకు గాయాలు

పుంగనూరు: రోడ్డు ప్రమాదంలో మోటార్ సైక్లిస్టు గాయపడిన సంఘటన మండలంలోని ఈడిగపల్లె వద్ద జరిగింది. వివరాలు.. మదనపల్లెకు చెందిన గణేష్(26) మదనపల్లె నుంచి పుంగనూరుకు వస్తూ మార్గమధ్యంలోని ఈడిగపల్లె వద్ద వాహనాన్ని తప్పించబోయి ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108లో అతడిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా 'మిలాద్–ఉన్–నబీ'



పుంగనూరు: మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



వి.కోట: రక్తదానం చేసి అందుకున్న ప్రశంసా పత్రాలతో యువకులు

వి.కోట: మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మసీదు వీధిలో ముస్లింలు ఘనంగా మిలాద్ ఉన్‌నబీ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఐ సోమశేఖర్‌రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కుల మతాలకు యువత ఇక్కడ రక్తదానం చేయడానికి రావడం అభినందనీయమన్నారు. కుప్పం పీఈఎస్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో రక్తదానం చేసిన 47మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్‌ఖాన్, గౌస్ పీర్, ఇక్బాల్, ఇస్మాయిల్, ఆరీఫ్, రౌనక్, బాషా అలీ, మూసా, జలీల్, నయూమ్ పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: మిలాద్–ఉన్–నబి సందర్భంగా శుక్రవారం స్థానిక మసీదులో ముస్లింలు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. పచ్చజెండాలు పట్టుకుని అల్లాను ప్రార్థిస్తూ ర్యాలీ చేసిన అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో హిందూ, ముస్లింలు పాల్గొన్నారు.

గజ బాధితులకు నష్ట పరిహార చెక్కులు



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పలమనేరు: పలమనేరు ఫారెస్ట్ రేంజి పరిధిలో ఏనుగుల దాడుల్లో పంట నష్టం, ప్రాణ నష్టం బాధిత రైతులకు రూ.12.77లక్షల పరిహారం చెక్కులను స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. పంటలు నష్టపోయిన 78 మందికి రూ.7.02లక్షలు, పాడిఆవు మృతి చెందిన రైతుకు రూ.75వేలు, ప్రాణనష్టం కలిగిన కుటుంబీకులకు రూ.5లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఏనుగుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, త్వరలో కొత్త టెక్నాలజీ సాయంతో ఏనుగులకు చిప్‌లు అమర్చి కుంకీలతో అడవిలోని ఏనుగులను కట్టడి చేస్తామన్నారు. కార్యక్రమంలో అటవీ శాఖాధికారి వేణుగోపాల్, ఎఫ్ఆర్వో నారాయణ, అటవీశాఖ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

సంతాపం.. పరామర్శ

చౌడేపల్లి: దిగువపల్లె మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి తల్లి చంకీ(82) మృతి చెందడం తీరనిలోటని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం షికారిపాళ్యంలో చంకీకి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, సర్పంచ్ సోనిలను ఓదార్చారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకొంటున్న ఎస్టీ విభాగం మహిళా రాష్ట్ర కార్యదర్శి అనుప్రియను పరామర్శించారు. కార్యక్రమంలో కో–ఆప్షన్‌మెంబరు ఇమ్రాన్, విద్యార్థి విభాగం కార్యదర్శి కళ్యాణ్ భరత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'ఓనం' వేడుకలు



ఓనం వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైస్ చైర్మన్ సునీల్‌రాజ్

కుప్పం రూరల్: ఓనం పండుగ కేరళకు ప్రత్యేకమైందని, పది రోజుల పాటు ప్రజలు పండుగ జరుపుకుంటారని కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఓనం వేడుకలు నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు కేరళ సాంప్రదాయ దుస్తులతో సందడి చేశారు. నర్సింగ్ విద్యార్థులు రంగు రంగు ముగ్గులు వేసి, పూజలు చేశారు. అనంతరం ఆట, పాటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

శక్తి నాగాలమ్మ వార్షికోత్సవం



చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరం మురకంబట్టు ఇందిరమ్మ కాలనీలోని శ్రీశక్తి నాగాలమ్మ ఆలయంలో శుక్రవారం వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, నగవగ్రహపూజ, కలశాభిషేకాలు, అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ టీచర్లకు అవార్డులు

చిత్తూరు కలెక్టరేట్: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న పలమనేరు, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు. శుక్రవారం స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, ప్రజాప్రతినిధులు వీటిని ప్రదానం చేశారు.



రవీంద్రనాయుడు, పీఎస్ హెచ్‌ఎం, కుప్పం



రుద్రాణి, వసియా ఫర్హత్, సుజాత



రాజగోపాల్, కౌసల్యాదేవి, రమ, రబ్బాని, సురేష్‌బాబు, సరళ, శశికుమార్



ఇర్ఫాన్ అలీ, రెడ్డి నరసింహులు, అమరేశ్, ఆనంద, శంకర్, కాంచన, ప్రియాంక



ఫిరోజ్ బాషా, వెంకటయ్య, ప్రసన్న కాంతి, షీబా, నిర్మలా, మోహన్, సంధ్య

నిమజ్జనం

కుప్పం: పట్టణంలోని హైబాటలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమను శుక్రవారం పలక వాయిద్యాల హోరు నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి పరమ సముద్రం చెరువులో నిమజ్జనం చేశారు.



పట్టణంలో ఊరేగుతున్న వినాయకస్వామి

బైపాస్ పనులకు మోక్షమెప్పుడో..?

- బైరెడ్డిపల్లె, వీ.కోటలకు మంజూరైన బైపాస్ రోడ్లు
- భూసేకరణ గెజిట్ గత ఏడాది జారీ చేసిన ఎన్‌హెచ్
- అభ్యంతరాలపై రైతులతో సమావేశం నిర్వహించినా ఇప్పటికీ మొదలు కాని పనులు



బైపాస్ రోడ్డు నిర్మాణం చేస్తామన్న బైరెడ్డిపల్లె మండల కేంద్రం

పలమనేరు: నియోజకవర్గంలోని మండల కేంద్రాలైన బైరెడ్డిపల్లె, వీ.కోటలలో బైపాస్ రోడ్ల నిర్మాణానికి గత ప్రభుత్వంలోనే రంగం సిద్ధమైంది. ఆ మేరకు రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ అప్పట్లోనే గెజిట్ విడుదల చేసింది. ఆపై భూములు కోల్పోయే రైతులతో సమావేశం సైతం నిర్వహించింది. వీరికి నష్టపరిహారాన్ని ఇచ్చింది. మూడునెలల క్రితం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిలు సైతం బైపాస్ రోడ్లను పరిశీలించి త్వరలో పనులు మొదలవుతాయని ప్రకటించారు. కానీ ఇప్పటి వరకూ బైపాస్ పనులకు మోక్షం కలగలేదు.

రూ.80కోట్లతో బైపాస్‌రోడ్ల నిర్మాణం

చిత్తూరు జిల్లాలో బైపాస్‌రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.70 కోట్లను ముందుగా ప్రకటించింది. ఆపై అంచనాలు పెంచి రూ.80 కోట్లుగా తెలిపింది. దీంతో వీ.కోట, బైరెడ్డిపల్లె మండల కేంద్రాలకు బైపాస్ రోడ్ల భూసేకరణ, నిర్మాణానికి వెచ్చించనున్నామని అధికారులు తెలిపారు. బైరెడ్డిపల్లె వద్ద ఆరుకిలోమీటర్ల మేర, వీ.కోటలో 10 కిలోమీటర్ల మేర రోడ్ల బైపాస్ రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉంది. దీంతోపాటు శాంతిపురం, కుప్పం ప్రాంతాల్లోనూ మరో మూడు బైపాస్‌లను కూటమి ప్రభుత్వం కోరడంతో ఇందుకు సంబంధించి సైతం నిధులు మంజూరు చేస్తామని ఎన్‌హెచ్ అధికారులు తెలిపారు.

మొదలుకాని పనులు

బైరెడ్డిపల్లె వద్ద బైపాస్ పనులకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు. కానీ వీ.కోటలో మాత్రం అలైన్‌మెంట్ మార్పు కారణంగా ఇబ్బంది ఉందని గతంలో ఎన్‌హెచ్‌డీఈ శివరామ్ తెలిపారు. ఏదేమైనా ఈ పనులు త్వరగా ప్రారంభిస్తేగానీ ఈ రెండు మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్య తీరేలా లేదు.

వెయ్.. చిందెయ్..!



అగ్గి మంటల నడుమ జగనన్న, ఎన్‌వీజీ పాటలకు స్టెపులేస్తున్న ప్రజలు, యువత

గంగవరం: మండలంలో జరుగుతున్న వినాయక స్వామి నిమజ్జనాల్లో జగనన్న పాటలకు యువత ఊగిపోతోంది. ఆ పాటలకు నృత్యాలు చేస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. అంతేకాదు; పలమనేరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పాటలకు సైతం జనం నిమజ్జనాల్లో చిందులేస్తున్నారు. గంగవరంలో గురువారం రాత్రి జరిగిన గణేష్ నిమజ్జనంలో జగనన్న, వెంకటేగౌడ పాటలు, డప్పు వాయిద్యాలకు ప్రజలు, అభిమానులు కలిసి హోరెత్తించేలా డ్యాన్సులు చేశారు.